ప్రజాశక్తి

బుధవారం 12 ఏప్రిల్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సామాజిక విప్లవ స్ఫూర్తి ప్రదాత ఫూలే

మండుటెండలో దీక్ష చేస్తున్న వి.శ్రీనివాసరావు, పాశం రామారావు, బషీర్ అహ్మద్ తదితరులు

- పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా ఆనాడే పోరాటం
- బిజెపి పాలనలో వెంటాడుతున్న మనువాద ధోరణులు
- 'మండుటెండలో పూలే దీక్ష'లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులకు నిరసనగా గుంటూరులో సిపిఎం ఆధ్వర్యంలో ప్రదర్శన

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా 150 ఏళ్ల క్రితమే సామాజిక విప్లవాన్ని తెచ్చిన ఘనత మహాత్మా జ్యోతిరావు ఫూలేకు దక్కుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో గుంటూరు లాడ్జి సెంటర్లో మండుటెండలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మంగళవారం దీక్ష చేపట్టారు. దీక్షకు మద్దతుగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, కార్యకర్తలు, ముస్లిమ్ లీగ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బషీర్ అహ్మద్

▶ 2లో

రూ.100 కోసం హత్య

రూ.200ను పంచుకునే క్రమంలో ఇద్దరు భవన నిర్మాణ కార్మికుల మధ్య ఘర్షణ

2వ

సమావేశంలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

ఐక్య ఉద్యమాలతోనే వరికపూడిసెల

హామీలిస్తున్నా విస్మరిస్తున్న పాలకపార్టీలు

ప్రాజెక్టు సాధన రౌండ్ టేబుల్ సమావేశంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఇతర నాయకులు

8లో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (బుధవారం సాయంత్రం) : 6.27

సహరీ (గురువారం ఉదయం) : 4.37

అశ్రునివాళి

కీ॥శే॥ కామ్రేడ్ సరికొండ మురహరి రాజు గారు

మరణం: 02-04-2023 సంస్మరణ : 12-04-2023

సి.పి.ఎం పార్టీ ఏర్పాటు చేసిన వయోజన విద్య ద్వారా వామపక్ష పుస్తకాలు చదివి పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై రొంపిచర్ల గ్రామ సి.పి.ఎం శాఖ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించి గ్రామంలో పార్టీ నిర్మాతగా ఉంటూ వార్డు మెంబరుగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి పార్టీ చూపిన మార్గంలో 40 ఏళ్ళ క్రితమే గ్రామంలో మీరు చేసిన అభివృద్ధి ఎప్పటికీ చెరగనిది. కుటుంబ శ్రేయస్సు లక్ష్యంగా, మా ఉన్నతికి తోడ్పాటునందించిన మీరు మా నుండి దూరమైనా, మీరు చూపిన మార్గంలో పయనించే మీ...కుటుంబసభ్యులు

భార్య: చిన్న వెంకట అప్పమ్మ
కుమారుడు: యస్.లెనిన్‌బాబు
కోడలు: కిరణ్మయి
మనమరాళ్ళు : శ్రియ, శ్రావ్య

కుమార్తెలు : టి.శారద, యస్.అపర్ణ
అల్లుళ్లు : టి.సుబ్బరాజు, ఆర్.లింగరాజు
మనమళ్ళు: ప్రవీణ్‌రాజు, నవీన్‌చంద్ అరుణ్‌చంద్.

అన్నయ్య: యస్.రామలింగరాజు, తమ్ముడు: పట్టాభిరామరాజు, చెల్లెలు: జొన్నలగడ్డ నరసమ్మ

స్థలం: యస్.యస్.యన్ కళాశాల క్రీడా ప్రాంగణం వెనుక నందు గల స్వగృహమందు పెదకర్మ జరుగును.
ఉదయం 11 గంటలకు సంస్మరణ సభ. కావున తెలియజేయడమైనది.

రూ.100 కోసం హత్య!

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక అమరావతి రోడ్డులోని రామా ఆస్పత్రి సమీపంలో రూ.100 కోసం మంగళవారం రాడ్ బెడింగ్ వర్కరు హత్యకు గురయ్యాడు. హత్యకు గురైన వ్యక్తిని కొండయ్య కాలనీకి చెందిన జె.రవి(38)గా గుర్తించారు. అరండల్‌పేట పోలీసుల కథనం ప్రకారం రవి, కుంచాల బాజీ అనే ఇద్దరు భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరు పనిచేసే మేస్త్రీ ఇద్దరికి ఖర్చుల కోసం చెరి రూ.100 చొప్పున రూ.200 నోటు ఇచ్చాడు. రవి తనకు రావాల్సిన రూ.100 అడిగాడు. దీంతో కుంచాల బాజీకి, రవికి మధ్య మాట మాట పెరిగింది. దీంతో గొడవ ప్రారంభం అయింది. దీంతో బాజీ సిమెంట్ బ్రిక్ రాయి తీసుకుని రవి తలపై వెనుక భాగమున కొట్టగా, బలమైన రక్తగాయమై రవి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మతుడి చెల్లెలు ఇరుగుల గోవిందమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుంచాల బాజీ పై హత్య కేసు నమోదు చేసి అరండల్‌పేట సిఐ రామానాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నాడు. నిందితుడు పరారీలో ఉన్నాడు.

హద్దు రాళ్లు వేయిస్తున్న పల్నాడు జెసి శ్యాం ప్రసాద్

రీ సర్వే చేసిన భూములకు హద్దు రాళ్లు

ప్రజాశక్తి-నరసరావుపేట

మండలంలోని కెఎం అగ్రహారం, రొంపిచర్ల మండలంలోని అలవాలలో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ మంగళవారం పర్యటించారు. రీసర్వే పూర్తయిన భూముల్లో హద్దురాళ్ల ఏర్పాటును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ సరిహద్దు రాళ్ల ఏర్పాటులో సమస్యలు తలెత్తకుండా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. పనులను వేగంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

రీసర్వే పూర్తయిన భూమల్లో హద్దురాళ్లు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని వనికుంటలో భూ హద్దురాళ్ల ఏర్పాటును ఆర్‌డిఒ శేషిరెడ్డి మంగళవారం పర్యవేక్షించారు. గ్రామంలో రీసర్వే పూర్తయిన భూములకు 608 హద్దురాళ్లను వేయించారు. వనికుంట రెవెన్యూ పరిధిలోని భూములకు 3463 హద్దురాళ్లు అవసరమని, ఇప్పటివరకు 1900 రాళ్లను ఏర్పాటు చేశామని తహశీల్దార్ ఆర్.వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ పి.చండీరాణి, వీఆర్వో నన్నేసాహెబ్, సచివాలయ సర్వేర్లు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నూజెండ్ల మండలం ములకలూరులోనూ రీసర్వే పూర్తి కావడంతో హద్దు రాళ్లను ఏర్పాటు చేస్తున్నారు.

పౌరాణిక కళాకారుడు రాంబాబుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో ఎన్టీఆర్ నటించిన 'కథానాయకుడు' చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. రోజుకొక కళాకారుణ్ణి సన్మానించే కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖ పౌరాణిక నాటక కళాకారుడు, దర్శకుడు అడుసుమల్లి రాంబాబును జగ్గడిగుంటపాలెం పార్టీ నాయ కులు కాటం రవికుమార్, సురకారపు ముకేష్, కటికం నాగ రాజు, మోర్ల వెంకయ్య, గుర్రం గోపి, తోట నాగేశ్వరరావు తదితరులు ఎన్టీర్ జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

గొప్ప సంఘసంస్కర్త పూలే

ప్రజాశక్తి-గుంటూరు

సమాజంలో అంటరానితనం నిర్మూలనతో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి కొనియాడారు. మంగళవారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ నిర్వహించిన జ్యోతి బాపూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్యేలు షేక్. మహమ్మద్ ముస్తఫా, మద్దాలి గిరిధర రావు, కిలారి వెంకట రోశయ్య, జెసీ రాజకుమారి, ఎంఆర్‌పిఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆనాటి సమాజంలో అంటరానివారు, మహిళలు పడుతున్న కష్టాలను చూసి వారిని ఉద్ధరించడానికి సమాజాన్ని సంస్కరించడానికి మహాత్మా జ్యోతిబా పూలే చేసిన కషి చిరస్మరణీయమన్నారు. కుటుంబంలో మహిళ చదువుకుంటే వారి ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెందుతుందని భావించి, ముందుగా భార్యకు చదువు చెప్పించారని, బాలికల చదువు కోసం మొదటిసారిగా దేశంలో పాఠశాలను స్థాపించి విద్యను అందించారన్నారు. తొలుత ట్రావెలర్స్ బంగ్లా వద్ద ఉన్న పూలే విగ్రహానికి కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ముంతాజ్ పఠాన్, యం. పురుషోత్తం, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు పాల్గొన్నారు.

జ్యోతి బాపూలే జయంతి సభలో మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక మున్సి పల్ ట్రావెలర్స్ బంగ్లాలో పూలే విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, జెసి జి.రాజకుమారి, ఇతర అధికారులు నివాళులర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పాశం రామారావు, నగర కార్యదర్శి నళినీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, నాయకులు బి.శ్రీనివాసరావు, ముత్యాలరావు, జి.మరియదాసు, ఎంఎ చిష్టి, కెవిపిఎస్ నగర నాయకులు కొండలరావు, ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణ రావు, ఎల్.అప్పిరెడ్డి, జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యేలు మద్దాలి గిరిధర్, ముస్తాఫా, కిలారి రోశయ్య, జిల్లాపరిషత్ చైరపర్సన్ హెనీ క్రిస్టినా, మేయర్ కావటి మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్లు సజీలా, డైమండ్‌బాబు, వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర రావు, బిసి సంఘం నాయకులు జూపూడి శ్రీనివాసరావు, అంగిరేకుల వరప్రసాద్, వైకే, కుమ్మర క్రాంతికుమార్, సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు ఉస్మాన్, రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం పాల్ విజయ్ కుమార్, నగర ఉపాధ్యక్షులు సయ్యద్ జాని, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్‌కుమార్, మాల మహానాడు జిల్లా కార్యదర్శి దారా హేమప్రసాద్, నాయీబ్రాహ్మణ జెఎసి అధ్యక్షులు తాటికొండ నరసింహారావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పావులూరి హనుమంతరావు, బిసి సంక్షేమ సంఘం నాయకులు రమణయ్య, నేషనల్ లిస్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నేషనల్ వైస్ చైర్మన్ జమీల్ అహ్మద్, బిసి, దళిత, ప్రజా సంఘాల నాయకులు పూలే విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ఇదిలా ఉండగా పూలే దంపతుల విగ్రహాలతో హిందూ కళాశాల జంక్షన్‌లో ఐలాండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ బిసి సంఘాల నాయకులు మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం నగర కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. వైసిపి ప్రాం తీయ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. డొక్కా మాణిక్య వరప్రసాద్, నాయకులు తాడిశెట్టి మురళీ, మాదా రాధ, కార్పొ రేటర్లు పాల్గొన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. నాయకులు కోవెలమూడి రవీంద్ర, రావిపాటి సాయి కృష్ణ, దాసరి రాజా మాస్టరు, డేగల ప్రభాకర్, నశీర్ అహ్మద్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, కలెక్టర్, జెసి తదితరులు

సామాజిక విప్లవ స్ఫూర్తి ప్రదాత పూలే

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా చేపట్టిన ఈ దీక్షలో వివిధ రాజకీయ పార్టీలు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత హిందూ కళాశాల సెంటర్‌లోని జ్యోతిరావు విగ్రహం నుంచి ర్యాలీగా దీక్షా శిబిరం వద్దకు చేరుకున్నారు. దీక్షా శిబిరం జరిగిన సభకు సిపిఎం నగర్ కార్యదర్శి కె.నళినికాంత్ అధ్యక్షత వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు పూలే అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. పెత్తందారుల నుంచి ఆయన వివక్ష ఎదుర్కొన్నారని, తన భార్యకు తానే చదువు చెప్పి ఆమెను దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని కొనియాడారు. బడుగువర్గాలకు రిజర్వేషన్లు కావాలని ఆనాడే పూలే పోరాడారని, ఆయన స్ఫూర్తితోనే రిజర్వేసన్ల అమలుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి చేశారని చెప్పారు. గుంటూరు హిందూ కళాశాల సెంటర్‌లో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గత 9 ఏళ్లుగా మనువాదుల ఆలోచన ధోరణులను పక్కాగా అమలు చేస్తున్నారని మండిపడ్డారు. 1998 డిఎస్‌సిలో రిజర్వేషన్లు అమలుకు నోచుకోకపోవడం విచారకరమన్నారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోకాలడ్డుతోందని, దేశంలో నిరుద్యోగం తాండవిస్తున్నా పాలకులకు ఏమాత్రం పట్టడం లేదని విమర్శించారు. కుల, మతాల పేరుతో వివిధ తరగతుల ప్రజల మధ్య బిజెపి చిచ్చుపెడుతోందని, ఆ పార్టీ అవలంబిస్తున్న విధానాలను సిఎం జగన్ సమర్థిస్తూ ప్రధాని మోడీకి భజన చేస్తున్నారని దుయ్యబట్టారు. అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ.చిష్టి మాట్లాడుతూ బిజెపి పాలనలో విద్వేషపూరిత రాజకీయాలు ఎక్కువగా చేస్తున్నారని అన్నారు. పూలే, అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా పాలన సాగుతోందన్నారు. పాశం రామారావు మాట్లాడుతూ మహిళలు చదువుకోకుండా అడ్డుపడ్డ పెత్తందారులను దిక్కరించి జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రి భాయ్ పూలేకు చదువు నేర్పారని అన్నారు. పూలే, అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా దేశంలో, రాష్ట్రంలో పాలన సాగుతోందని అన్నారు. వైసిపి పాలనలో సంక్షేమ పథకాల పేరుతో రూ.10 ఇచ్చి పన్నుల రూపంలో పేదల నుంచి రూ.20 వసూలు చేస్తున్నారని అన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ మాట్లాడుతూ ప్రతి 45 నిమిషాలకు ఒక దళితపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని, వాకపల్లిలో గిరిజన మహిళలపై గ్రే హౌండ్స్ పోలీసులు లైంగికదాడికి పాల్పడిన ఘటనను కోర్టు నిర్ధారించినా ఎవరిపైనా చర్యలు తీసుకోలేదని అన్నారు. కార్యక్రమంలో ఇండియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర అధ్యక్షులు బషీర్ అహ్మద్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్.ఈశ్వరరావు, టిడిపి నాయకులు కె.శివరామయ్య, ఎఐటియుసి గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణ, సిపిఐ నగర కార్యదర్శి మాల్యాద్రి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు వి.నరసింహారావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపోరు నాయకులు పి.కోటేశ్వరరావు, పోస్టల్ ఉద్యోగుల ఫెడరేషన్ నాయకులు హనుమంతరెడ్డి, కెవిపిఎస్ నాయకులు జి.మరియదాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్, అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె బాష, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, రంగస్వామి, టి.రాధ, గోరంట్ల వెంకటరావు, జి.మరియదాసు, మస్తాన్‌వలి, బి.కొండలరావు, కె.రూఫస్, బి.ముత్యాల రావు, ఎ.నికల్‌సన్, ఎన్.మస్తాన్‌రావు, పి.ఎన్.ఎం. రాంబాబు, సిహెచ్.కుమార్, సలీమ్, ఎల్.ఎస్.భారవి, ఎస్.కార్తీక్, పిఎన్ఎం రాంబాబు, ఖాజావలి, ఆర్.సాంబశివరావు, బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

అచ్చంపేటలో అవినీతిపై విచారణ

కోనూరు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణలో అక్రమాలు - జిల్లా అధికారులతో విచారణకు కోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అచ్చంపేట

అచ్చంపేట మండల పరిధిలోని కోనూరు గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణపై రైతుల వద్ద నుండి డబ్బులు వసూలు చేయటం నిబంధనలో ప్రకారం కొనసాగడం లేదంటూ గ్రామానికి చెందిన శాఖ మూరి శ్రీనివాసరావు కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో కోర్టు విచారణ కమిటీ ద్వారా నివేదిక అందించాలంటూ ఆదేశాలు జారీచేశారు. జిల్లా ఉన్నతాధికారులు కమిటీ జిల్లా రిజిస్ట్రార్ పి ప్రసాద్, జిల్లా కోపరేటీవ్ అధికారి నాగ శ్రీనివాస్ మంగళవారం అచ్చంపేట తహశీల్దార్ కార్యాలయంలో కోనూరు, ఊటుకూరు గ్రామలకు చెందిన రైతులతో విచారణ నిర్వహించారు. రెండు గ్రామాలకు చెందిన దాదాపు 200 మంది రైతులు తహశీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చారు. ఇచ్చిన వారిలో టిడిపి, వైసిపి రాజకీయ పార్టీలకు చెందిన వారుకూడా ఉండటంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల సమక్షంలో విచారణ కొనసాగించారు. 2004 సంవత్సరంలో ఏఐబిపి నీటిపారుదల అభివద్ధి క్రింద రూ.2 కోట్ల 43 లక్షల నిధులతో ఎన్ ఎస్ పి అధికారులు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేశారు. ఇరిగేషన్ పరిధిలో1200 మంది రైతులకు చెందిన కోనూరు 968, ఊటుకూరు 1450 ఎకరాలకు నీరు అందుతుంది. దీని నిర్వహణకు 24గంటలు విద్యుత్ ప్రభుత్వం భరిస్తుంది. కాపలా, మరమ్మతులు వంటి పనులు రైతులు యూనియన్‌గా కొంతమందిని కమిటీగా ఎన్నుకును మరమ్మతులు

కొనసాగించాలి. ఈక్రమంలో 9 మందితో చంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో కమిటీ ఏర్పాటు చేశారు. బ్యాంక్ అకౌంట్ ఏర్పరచుకొని రైతులు వద్ద నుండి నగదు వసూలు చేసి తద్వారా మీటింగ్ ఏర్పాటు చేసి జమ ఖర్చు వివరాలు తెలపాల్సి ఉంది. ఈ కమిటీలో ఛైర్మన్‌గా కొనసాగుతున్న పసుపులేటి శ్రీను సహా 5గురు సభ్యులు మరణించారు. ఇరిగేషన్‌కు వైస్ ప్రెసిడెంట్‌గా ఏకుల నీలాంబరి, కార్యదర్శిగా పి జనార్ధన్, ట్రెజరర్‌గా జి శ్రీను సభ్యునిగా పాలడుగు పాములు కొనసాగుతున్నారు. ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో రైతుల వద్ద నుండి ఎకరానికి రూ. 5 వేలు వసూలు చేస్తున్నారని, ఆ నగదు బ్యాంకులో జమ కావడం లేదని అవినీతికి పాల్పడుతున్నారంటూ నిబంధనల అనుసరించి నూతన కమిటీని ఎన్నిక చేయాలంటూ కొంతమంది రైతులు కమిటీ ముందు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

తల్లిదండ్రుల చెంతకు బాలుడు

ప్రజాశక్తి-తెనాలి

బాలుడిని తండ్రికి అప్పగిస్తున్న ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు

రూరల్ గ్రామం పెదరావూరంలో సంచరిస్తూ పోలీసుల అదుపులో ఉన్న మూగ, చెవిటి బాలుడి ఆచూకి లభ్యమైంది. ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు వెల్లడించిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం ఒక మూగ, చెవిటి 16 సంవత్స రాల బాలుడు తప్పిపోయి మాట్లాడలేని స్థితిలో ఉండటంతో స్థానికుల ద్వారా తెలుసుకుని పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పత్రికల్లో ప్రచారం ద్వారా బాలుడిని కుటుంబ సభ్యులు గుర్తించారు. బాపట్ల జిల్లా, నగరం మండలం, ఉల్లిపాలెం గ్రామానికి చెందిన బాలుడిని చికిత్స నిమిత్తం తండ్రీ ప్రసాద్ కఠెవరం గ్రామంలో మానసిక వైద్యశాలకు చికిత్స నిమిత్తం తీసుకు రాగా, తిరిగి వెళ్లే క్రమంలో బైక్ పై నుంచి దూకి పారిపోయాడు. వెతికినా ఫలితం లేకపోవటంతో తండ్రి ఇంటికి వెళ్ళిపోయాడు. పత్రికల ద్వారా పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం తెలుసుకొని మంగళవారం రూరల్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల అదుపులో ఉన్న బాలుడిని తండ్రికి అప్పగించడంతో కథ సుఖాంతమైంది.

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోనే మాచర్ల గుంటూరు ప్రధాన రహదారిపై మంగళవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం తేలపుట్ల గ్రామానికి చెందిన బొజ్జ వెంకట రమణ (43) ఈపూరు గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. రెంటచింతల మండలంలోని జెట్టిపాలెం గ్రామంలో గల మైసమ్మ దేవాలయానికి ద్విచక్ర వాహనంపై భర్తతో వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వెంకటరమణకు తీవ్ర గాయాలవడంతో వెంటనే గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినది మత దేహాన్ని గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐటిసి ఆధ్వర్యంలో సమ్మర్‌పేట చెరువు అభివృద్ధి

ప్రజాశక్తి-గుంటూరు

శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కమిషనర్, ఎమ్మెల్యే తదితరులు

నగరాభివృద్ధిలో కార్పోరేట్ సంస్థల భాగస్వామ్యం కూడా అవసరమని, ప్రజోపయోగ కార్యక్రమాలకు ఐటిసి బంగారు భవిష్యత్ వారు ముందుకు రావడం అభినందనీయమని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. ఐటిసి బంగారు భవిష్యత్ వారు సిఎస్ఆర్‌లో భాగంగా అభివృద్ధి చేయనున్న ఇన్నర్ రింగురోడ్డు వద్ద సమ్మర్ పేట చెరువు పనులకు స్థానిక ఎంఎల్ఎ మేకతోటి సుచరిత, ఐటిసి అగ్రి బిజినెస్ సిఈఓ రామప్రసాద్‌తో కలిసి కమిషనర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాటితో పాటుగా కాలనీల్లో అంతర్గత పార్కులు, వాకింగ్ ట్రాక్‌లను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నగరంలోని కార్పొరేట్ సంస్థలు కూడా నగర ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యం కోసం సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని కోరారు. సమ్మర్‌పేట చెరువుని ఐటిసి వారు మోడల్‌గా అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చారన్నారు. ఐటిసి అగ్రి బిజినెస్ డివిజన్ సిఈఓ హెచ్.ఎన్.రామప్రసాద్ మాట్లాడారు. అనంతరం కమిషనర్ ఐటిసి ఆధ్వర్యంలో అమరావతి రోడ్డులో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో విద్యార్థులతో మాట్లాడి శిక్షణ వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి డైరెక్టర్ పిల్లిమేరి, కార్పొరేటర్లు స్మితపద్మజ, సాంబిరెడ్డి, ఐటిసి అగ్రి బిజినెస్ హెచ్.ఆర్ పవన్, ఏంఎస్‌కె. ఆర్.ఎం.గౌరీనాయుడు, జిఎంసి ఎస్ఈ భాస్కర్, ఇఇ శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM X ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD

OP. NO. **287** OF **2022**

Between:
Perepally Radhamma. .....Petitioner
And
Anuraga Malini and Others. ..Respondents

To,
1.Anuraga Malini,S/o.Chilaka China Sam,Occ:Owner of Crime vehicle, R/o.H.No.6-148/C,Chinakakani Village,Mangalagiri Mandal,Guntoor Dist. ...R1
2.Nanduri Srinivas Rao,S/o.Rama Rao,Occ:Business,R/o. H.No.7-20-245,Sharada Colony,11th LaneGuntur, Guntur Dist. ...R2

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on19/04/2023. at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s. Matham Vishwanath,
Advocate
H.No. 6-3-354/8/6,
Hindi Nagar,Punjagutta,Hyderabad.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	120,617
మిర్చి ఎగుమతి	:	125,520
మిర్చి నిల్వ	:	89656

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,000- 24,000
నెం.5	10,500 - 21000
273	12000 - 22500
341	12000 - 25000
4884	17500 - 19500
సూపర్-10	11000 - 20000
నాన్ ఎసి	
తేజ	9000 - 25000
బడిగి	10000 - 26000
దేవనూరు డీలక్స్	9500 - 22000
తాలుకాయలు	5,500 - 13,000

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, పెదకొండూరు గ్రామం, డోర్ నెం.1-182/బి కాపురస్తురాలు శ్రీ అత్తలూరి రంగారావు గారి భార్య బసవ శివలీల గారి సంజాయిషీ పొంది తెలియజేయునది. నా క్లయింటు యొక్క కుమార్డు అత్తలూరి యోగేశ్వరరావు గారు, అంగలకుదురు గ్రామము దగ్గర గత సం॥ర కాలముగా జీవనము సాగిస్తూ వున్నాము. ది.26-03-2023న య.1-53 3/4సెంట్లు శేరి మెరక భూమి తాలూకు దుగ్గిరాల యస్.ఆర్.ఓ.లో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజు నెం.1496/1976 మధ్యాహ్నం గం.3.00లకు అంగలకుదురులో జిరాక్స్ తీయించుకొనుటకు వెళుచుండగా మెయిన్ రోడ్డు సమీపంలో పోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసునకు ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
షేక్ కరీమూన్,
కె.కోటేశ్వర రావు,
అడ్వకేట్స్, తెనాలి.
సెల్.నెం:8309605917.

In The Junior Civil Judge Piduguralla
O.S.No.64/21

Between:-
కొలిశెట్టి నరేష్ కుమార్ ... Plaintiff
And
కొనకొండ్ల కాశి రామారావు ...Defendant

పై దావాలో Defendant కి ఎన్నిసార్లు Summons పంపినను Summons తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున పై కోర్టువారు Defendant కి ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా Summons తెలియజేయవల్సిందిగా జారీచేసినారు. కనుక ది.24-04-2023 ఉదయం గం॥10-30 ని॥లకు Defendant కాని అతని తరపు అడ్వకేట్ కాని హాజరు కావల్సిందిగా కోరడమైనది. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
పెండేల చంద్రకళ,
అడ్వకేట్, పిడుగురాళ్ళ,
సెల్:నెం.9440668769.

మహారాజశ్రీ 5వ అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు :: రాజమహేంద్రవరం

I.A.No. 415/2021
O.S.No. 205/2016

బిట్వీన్:

M/s. శ్రీ S.V.R.K. పౌల్ట్రీస్, రిజిష్టర్డ్ పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్, Rep. by Its మేనేజింగ్ పార్ట్‌నర్ ఎ.వెంకటేశ్వరరావు (డైడ్), Rep. by Its పార్ట్‌నర్ అనపర్తి సత్యపాయి కుమారి

...పిటీషనర్లు /వాదులు

మరియు

ఆర్-1) బర్రెల సత్యనారాయణమూర్తి, తండ్రి: రామస్వామి, హిందు, వయస్సు 78 సం॥లు, రిటైర్డ్ ఇంజనీర్, ఖాజా గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, వగైరాలు.

...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

ప్రకటన

పై నెంబరు దావా గ్రంథములో శ్రీ కోర్టు వారి డిస్మిస్ ఉత్తర్వులు రద్దు చేయమని కోరుతు దాఖలు చేసిన పిటీషను ఐ.ఎ.నెం. 415/2021లో పై 1వ రెస్పాండెంటు బర్రెల సత్యన్నారాయణ మూర్తి గారి హాజరు నిమిత్తం ది.28-04-2023వ తేదీకు వాయిదా అయివున్నది. కావున పై ఐ.ఎ.నెం. 415/2021 పిటీషనులో 1వ రెస్పాండెంటు అయిన బర్రెల సత్యనారాయణ మూర్తి గార్కి ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల పై తేదీ **ది.28-04-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయితూ స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తెలియజేసుకొనవలెనని** లేని ఎడల వారి పరోక్షమందు పై పిటీషను ఐ.ఎ.నెం. 415/2021ను శ్రీ కోర్టు వారు తీర్మానించు దురని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
సి.హెచ్.వెంకటేశ్వరరావు,
సి.హెచ్.దత్త కృష్ణ నిఖిత్,
రాజమండ్రి, పిటీషనరు తరుపు అడ్వకేట్స్,
25-3-23. రాజమండ్రి.

గ్రామ పంచాయతీ కార్యాలయము -కొలకలూరు టెండర్ ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. 04/2023 తేది: 11-04-2023

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, కొలకలూరు గ్రామపంచాయితీ కార్యాలయంలో ఈ క్రింద తెలుపబడిన పనులను ది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు చేయుటకు సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి. సదరు టెండర్లు ది: 21-04-2023 మధ్యాహ్నం గం. 3:00ల వరకు ఈ క్రింది సంతకముదారునిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదే రోజు సాయంత్రం గం: 4:00లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరువబడును. సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు ఈ కార్యాలయం పని వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూల్

వ.నెం.	2023-24 సంవత్సరమునకు చేయువలసిన పనులు	ధరావత్తు
1.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయతీలో ది. 1-04-2023 నుండి 31-03-2024 వరకు స్వీపర్లుగా పనిచేయుట మొత్తం పోస్టులు-19	100-00
2.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయతీలో ది. 1-04-2023 నుండి 31-03-2024 వరకు పిడబ్ల్యు.ఎస్.ఆపరేటర్‌గా పనిచేయుట-3	100-00
3.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయతీలో ది. 1-04-2023 నుండి 31-03-2024 వరకు ట్రాక్టర్ డ్రైవరుగా పనిచేయుట-2	100-00
4.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయతీలో ది 1-04-2023 నుండి 31-03-2024 వరకు ఎలక్ట్రీషియన్‌గా పనిచేయుట-2	100-00
5.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయతీలో ది. 1-04-2023 నుండి 31-03-2024 వరకు నైట్ వాచ్‌మెన్‌గా పనిచేయుట-1	100-00
6.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయతీలో ది. 1-04-2023 నుండి 31-03-2024 వరకు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుట-1	100-00
7.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయతీలో ది. 1-04-2023 నుండి 31-03-2024 వరకు లైబ్రేరియన్‌గా పనిచేయుట-2	100-00
8.	2023-24 సం॥నకు ఈ గ్రామ పంచాయతీకి అవసరమైన కరెంట్ సామన్లు సప్లయ్ చేయుట(నాణ్యమైన క్వాలటీ)	
9.	2023-24 సం॥నకు ఈ గ్రామ పంచాయతీకి అవసరమైన స్టేషనరీ సామన్లు సప్లయ్ చేయుట(నాణ్యమైన క్వాలటీ)	
10.	2023-24 సం॥నకు ఈ గ్రామ పంచాయతీకి అవసరమైన ఆర్.డబ్ల్యు.ఎస్ సామన్లు సప్లయ్ చేయుట(నాణ్యమైన క్వాలటీ)	100-00
11.	2023-24 సం॥నకు ఈ గ్రామ పంచాయతీకి అవసరమైన పి.హెచ్ సామన్లు సప్లయ్ చేయుట(నాణ్యమైన క్వాలటీ)	100-00

సం// టి.విద్యాసాగర్,
పంచాయితీ కార్యదర్శి
కొలకలూరు గ్రామపంచాయితీ.

మహాత్మా జ్యోతిబాపూలేకు ఘన నివాళులు

నిర్మానుష్యంగా ఉన్న ప్రధాన రహదారి

భానుడు భగభగ
రెంటచింతల @ 42 డిగ్రీలు

ప్రజాశక్తి - రెంటచింతల

రెండు తెలుగు రాష్ట్రాలలో అత్యధికంగా ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రాంతంగా పేరుగాంచిన రెంటచింతలలో మంగళవారం సూర్యుడు భగభగలాడాడు. ఉదయం 9 గంటల నుండి తన ప్రతాపం చూపించడంతో ప్రధాన వీధులు నిర్మానుషంగా మారాయి. రైతులు, కూలీలు వివిధ వర్గాల ప్రజలు విద్యార్థులు ఎండలకు అల్లాడిపోయారు. గత నెలలో రెండు మూడు రోజులు ఎండలు కాసినప్పటికీ తరువాత తగ్గుముఖం పట్టాయి. మరలా ఏప్రిల్ నెలలో రెండు రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నది. ఎండ తీవ్రత ఏప్రిల్ నెలలోనే ఇలా ఉంటే మేలో ఏ విధంగా ఉంటాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పనిచేయని వాతావరణ నమోదు కేంద్రం

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోనే భారత వాతావరణ కేంద్రంలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో వాతావరణ నమోదుకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఎర్రటి ఎండల్లో కచ్చితమైన ఉష్ణోగ్రత నమోదుకు ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుంది ఇటువంటి తరుణంలో మూలన పడటంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి ఈ వాతావరణ నమోదు కేంద్రానికి సుదీర్ఘ చరిత్ర ఉంది భారతదేశానికి స్వాతంత్రం రాక పూర్వమే రెంటచింతలలోనే లోథరన్ ఆసుపత్రి ఆవరణలో 1936లో అమర్చారు అప్పటినుంచి సేవలందిస్తూనే ఉంది 2015లో దీనిని గురజాల మండలం జంగమేశ్వరపురం గ్రామంలోనే వ్యవసాయ పరిశోధన విశ్వవిద్యాలయానికి తరలించారు రెంటచింతల గ్రామస్తుల పలు శాఖల అధికారులను సంప్రదించి మళ్లీ రెంటచింతలకు వచ్చేలా కషి చేశారు అందులో భాగంగా 2016 జనవరి 14న అత్యంత అధునాతన టెక్నాలజీతో యంత్రాలను కొరియా నుంచి తెప్పించి సెంట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు గంట గంటకు ఇక్కడ ఉష్ణోగ్రత వర్షపాతం పూణేలోనే ఎర్త్ స్టేషన్కు అక్కడనుండి ఐఎంబి వెబ్సైట్కు సమాచారం పంపేలా ఏర్పాటు చేశారు కానీ కొన్ని సాంకేతిక లోపాలతో మూలన పడింది సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు మరలా వాతావరణ నమోదు కేంద్రాన్ని ఏర్పాటుకు కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు 2002 మే లో 50 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం ఇక్కడ రికార్డు.

మస్తానమ్మకు సిపిఎం నాయకుల నివాళి

ప్రజాశక్తి - చిలకలూరిపేట : మండలంలోని వేలూరుకు చెందిన సిపిఐ సభ్యులు బి.మస్తానమ్మ మంగళవారం మృతి చెందారు. ఆమె కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్నారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మస్తానమ్మ భౌతికకాయాన్ని సిపిఎం చిలకలూరి పేట పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, నాయకులు ఎం.విల్సన్, ఎస్.లూథర్, పి.శ్రీనివాసరావు సందర్శించి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

కరుడుగట్టిన కుల, దురాచార వ్యవస్థలపై పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతి బాపూలే అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించగా చిత్రపటానికి పూలమాలలేసిన మంత్రి మాట్లాడారు. గాంధీకంటే ముందే మహాత్మగా జ్యోతిరావుపూలే ప్రజాదరణ పొందారని చెప్పారు.

ప్రజాశక్తి-నరసరావుపేట

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో పల్నాడు రోడ్డులోని విగ్రహానికి సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో పూలమాలలేసి ఘన నివాళులర్పించారు. నాయకులు వై.రాధాకృష్ణ, ఏపూరి గోపాలరావు, డి.శివకుమారి, సిలార్ మసూద్, కె.రాంబాబు, వి.వెంకట్, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

అణగారిన సామాజిక తరగతుల వారికి విద్యనందించిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య అన్నారు. తాలూకా సెంటర్లోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం చలమయ్య మాట్లాడుతూ బ్రాహ్మణ భావజాలం కొనసాగుతూ నిమ్నకులాల వారికి విద్య లేని రోజుల్లో ఆ వ్యవస్థకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే పోరాడారని గుర్తు చేశారు. వెనుకబడిన కులాల్లోని మహిళలు సైతం విద్యనభ్యసించాలనే సంకల్పంతో తన భార్య సావిత్రిబాయి పూలేను తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు జి.ఉమశ్రీ, కె.శివదుర్గారావు, ఆర్.పురుషోత్తం, ఎం.హరిపోతురాజు, జి.రజిని, మస్తాన్‌వలి, పి.ప్రభాకర్ పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావుపూలే 197వ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల ఘన నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే విగ్రహాలు, చిత్రపటాలకు వివిధ రాజకీయ పార్టీలు, సంఘాల నాయకులు పూలమాలలు వేశారు. అణగారిన కులాలకు, స్త్రీలకు విద్య కోసం పూలే దంపతులు చేసిన కృషిని, సమాజాభ్యున్నతి కోసం వారు పాటుపడిన తీరును గుర్తు చేసుకున్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

స్థానిక కెవిపిఎస్ కార్యాలయంలో జయంతి సభ నిర్వహించారు. తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతపల్లి నాగమల్లేశ్వరరావు పూలమాలవేసి నివాళులులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే తన చిన్నతనం నుండి అనేక ఇబ్బందులు పడుతూ ఉన్నత విద్యను అభ్యసించారని, అంటరానితనానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారని చెప్పారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం పోరాడారన్నారు. స్త్రీలు విద్యావంతులవ్వాలని తపించారని చెప్పారు. కార్యక్రమంలో జి.బాలకృష్ణ, టి.అమరలింగేశ్వరరావు, నరసింహారావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అచ్చంపేట

అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ట్రస్ట్ అధ్యక్షులు, వైసిపి మండలం అధ్యక్షుడు సిహెచ్.చంద్రయ్య, టి.ఆంజనేయులు, ఎస్.నరసింహారావు, ఎస్.శ్రీనివాసరావు, పి.కోటేశ్వరరావు, ఎస్.ఏడుకొండలు, ఎన్.వెంకటేష్, బి.నీలయ్య పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో నివాళులర్పించగా ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎస్.ఆశీర్వాదం మాట్లాడారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పండరిపురంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో జంయతి సభ ఎం.విల్సన్ అధ్యక్షతన నిర్వహించారు. చిత్రపటానికి రైతు సంఘం నాయకులు బి.శంకరరావు పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటే శ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు ఎస్.లూథర్, ఎస్.బాబు, ఆటో వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు పి.రాజు, భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.రోశయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

స్థానిక శాఖ గ్రంథాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పోపూరి గంగయ్యచౌదరి పూలమాలలేశారు. గ్రంథాలయాధికారి సిహెచ్ అంజమ్మ, ఎం.రామారావు, శివరామకృష్ణ, బి.శ్రీను, డి.సురేష్, మల్లికార్జునరావు, సంజీవరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దాచేపల్లి

టిడిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ క్రమశిక్షణ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగేశ్వరావు మాట్లాడారు. ఎన్.పుల్లయ్య, బద్రి, టి.శ్రీనివాసరావు, తుల్లా, పి.భాస్కరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

టైల్‌పాండ్ ప్రాజెక్టు ఆవరణలో జ్యోతిరావు పూలే విగ్రహానికి ప్రాజెక్టు ఎస్సీ వెంకటరమణ పూలమాలలేసి నివాళు లర్పించారు. రెంటచింతలలో కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహిం చారు. ఫౌండేషన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాసరావు, ఎడిఇ రామాంజనేయులు, ఇ.శ్రీకాంత్, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలతోని పూలే విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ, దళిత బహుజన సంక్షేమ సంఘం, బిజెపి, బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలేసి నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ వై.రామచంద్రారెడ్డి, దళిత బహుజన సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసాద్, బిసి సంక్షేమ సంఘ నియోజకవర్గ అధ్యక్షులు కె.మల్లికార్జునయాదవ్ మాట్లాడారు. జి.నాసరయ్య, క్రాంతికుమార్, సాయిశర్మ, చిననాసరయ్య, కోటేశ్వరరావు, రామయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

స్థానిక శాఖ గ్రంథాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి విద్యార్థులతో కలిసి గ్రంథాలయ నిర్వాహకులు గంటా శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కథల పోటీల్లో విజేతలకు పుస్తకాలను బహుమతులుగా అందించారు.

పసుపు క్వింటాళ్ రూ.10 వేలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

పసుపును క్వింటా రూ.10వేలకు ప్రభుత్వం కొనుగోలు చేయాలనీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, సహాయ కార్యదర్శి వి కృష్ణయ్య, జొన్న శివశంకరరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం కె. బి ప్రజా సంఘాల కార్యాలయంలో పసుపు రైతుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఇటీవల రాష్ట్రంలో కురిసిన వర్షాలకు ఆరబెట్టిన పసుపు పంట (కటుకు) రెడ్డిష్గా మారడం వలన పసుపును అమ్ముకునేందుకు రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. పసుపు వ్యాపారులు క్వింటా పసుపు ధర రూ.వెయ్యి తగ్గించి తక్కువ ధరకు రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర 5500 పలుకుతుండగా, తడిసి, రంగు మారిందనే సాకుతో రూ.4500 రూపాయలకే క్వింటా పసుపును కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పసుపు క్వింటా 6850 రూపాయలకు ఎక్కడ కొనుగోలు చేయడం లేదని ఆయన అన్నారు. తక్షణమే పసుపు పంట వేసిన రైతులు నష్టపోకుండా దుగ్గిరాల మార్కెట్ యార్డు ద్వారా పసుపును రూ. 6850 కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పసుపు నాణ్యత గుర్తించడంలో కుర్క్ మెన్ శాతం ఆధారంగా సహజంగానే నాలుగు నుండి ఏడు శాతం క్వాలిటీ ఉంటుందని అన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన పసుపు విత్తనాలు రైతులకు అందించకపోవడం వలన తక్కువ ధర పలుకుతుందని ఆయన అన్నారు. తక్షణం పసుపు రైతులను ఆదుకునేందుకు క్వింటా పసుపు రూ.పదివేలకు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై కేశవరావు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య, జొన్నా శివశంకర్ తదితరులు

దుగ్గిరాలలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై
14 నుండి సిపిఎం ప్రచారం

ప్రజాశక్తి-దుగ్గిరాల :దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు అన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 14 నుండి 30 తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజకీయ ప్రచార యాత్ర చేయనున్నారని ఆయన తెలిపారు మండలం లోని 18 గ్రామాల్లో ఈ యాత్ర కొనసాగు తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వల్లభనేని సాంబశివరావు, జెట్టి బాలరాజు, ఎన్ యోగేశ్వరరావు, ఎం నాగమల్లేశ్వరరావు, కొండూరు కోటయ్య, వై బ్రహ్మేశ్వరావు, వైస్టాలిన్, చిరంజీవి పాల్గొన్నారు.

తెనాలి సమావేశంలో సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-తెనాలి

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే ప్రచార యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక గాంధీ నగర్ లోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. సామాన్యుల మనుగడకు విఘాతంగా మారిన బిజెపి విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 14 నుంచి 30 వరకు వామపక్షాల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 14న జరిగే అంబేద్కర్ జయంతి సందర్భంగా రైల్వే స్టేషన్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించి, ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, సిపిఎం నాయకులు షేక్ హుస్సేన్ వలి, సిపిఐ నాయకులు బొల్లిమంత కష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి పల్నాటి నాగరాజు, పట్టణ కార్యదర్శి బిల్లా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఫ్యామిలీ డాక్టర్..

వైద్యాధికారుల్ని ఆదేశించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని పకడ్బందీగా జిల్లాలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లోని వీసీ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖపై అధికారులతో సమీక్షించారు. జగనన్న కంటి వెలుగు కార్యక్రమం అమలు, పట్టణ ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణం, ముఖ ఆధారిత హాజరు, ఫ్యామిలీ డాక్టర్ విధానం, అసంక్రమణ వ్యాధులైన అధిక రక్తపోటు, మధుమేహం పరీక్షల నిర్వహణ, గర్భిణీస్త్రీల ప్రసవ ప్రణాళిక, ఆసుపత్రికి తరలించే కార్యక్రమం, జాతీయ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం అమలు, ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్భవ, కుష్టు నివారణ కార్యక్రమం, క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం, అత్యవసర వాహనాలైన 108 సర్వీసులు, ఫీవర్ సర్వేలపై సమీక్షించి వైద్యాధికారులకు కలెక్టర్ తగు సూచనలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఫీవర్ సర్వే ద్వారా గుర్తించిన ఎనిమిది వందల జ్వర పీడితులకు కోవిడ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన పక్షంలో ఐసోలేషన్ కిట్ల ద్వారా చికిత్స అందించామని తెలిపారు. అదే విధంగా

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించినందున వైద్యాధికారులు శ్రద్ధతో, అంకితభావంతో వైద్యసేవలు అందించాలన్నారు. వైద్యాధికా రులు విధినిర్వహణలో అలసత్వం వహించరాదని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.పెదనందిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్యాధికారులు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ విధులకు సరిగా హాజరు కావట్లేదని, వారికి షోకాజు నోటిసులు జారీ చేయాలని కలెక్టర్ జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. వైద్యాధికారుల హాజరు వంద శాతం వుండాలని, హాజరును ఎప్పటికప్పు డు పరిశీలించా ల ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 108 వాహన సేవలు మరింత మెరుగ్గా అందించాలన్నారు. సమీక్షలో డిఎం అండ్హెచ్ఓ డాక్టర్ శ్రావణ్ బాబు, డిసిహెచ్ఎస్ డాక్టర్ హనుమంతరావు, జీజీహెచ్ పర్యవేక్షకులు డాక్టర్ ప్రభావతి, డిఎన్ఎన్ఓ డాక్టర్ లక్ష్మానాయక్, డిఐఓ డాక్టర్ సుబ్బరాజు పాల్గొన్నారు.

పాలీసెట్ మహిళా అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

పాలీటెక్నిక్ ప్రవేశ పరీక్ష (పాలీసెట్-2023) రాసే మహిళా అభ్యర్థులకు స్థానిక గుజ్జనగుండ్లలోని గుంటూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజిలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకర్రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏప్రిల్ 17వ తేదీ నుండి మే 5 వరకూ ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్న వారు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజిలో, కాలేజి పనివేళలలో సంప్రదించాలని కోరారు.

చెక్కును అందచేస్తున్న రంగారావు తదితరులు

వజ్జా భార్గవి నాగలక్ష్మి ట్రస్ట్ వితరణ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ఫార్మకాలజీ విభాగంలో ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలు బహుకరించటానికి వజ్జా భార్గవి నాగలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్, ఏఎన్యు విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ వజ్జారంగారావు, కార్యదర్శి శేషారత్నం రూ. 1లక్ష చెక్కును అందచేశారు. ఈ మేరకు మంగళవారం చెక్కును వారు కళాశాల ఛైర్మన్ జూపూడిరంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధనరావుకు అందచేశారు. తమ కుమార్తె భార్గవి నాగలక్ష్మి విజయవాడ సిద్ధార్థలో బి.ఫార్మసీ, ఆంధ్రా యూనివర్సిటీలో ఎం.ఫార్మసీ చదివి ప్రథమ స్థానం సాధించిందని, రెడ్డీస్ ల్యాబ్లో సైంటిస్టుగా పనిచేస్తూ మృతి చెందిందని, ఆమె జ్ఞాపకార్థం విరాళం అందిస్తున్నట్లు ప్రొఫెసర్ రంగారావు తెలియజేశారు. జూపూడి రంగరాజు, డాక్టర్ మధుసూదనరావు ట్రస్ట్ ప్రతినిధుల్ని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, వైస్ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మాసూటికల్స్ హెచ్ఒడి డాక్టర్ ఎ.సీతాదేవి, ఫార్మా డి డైరెక్టర్ పి.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎఐకెఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

దేశ అభివృద్ధిలోనూ దేశ సౌభాగ్యానికి రైతాంగ ఉద్యమం పాత్ర మరువలేనిదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వికృష్ణయ్య అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, వడ్డేశ్వరం కొరటాల, బాపనయ్య భవన్ వద్ద ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ముందుగా ఎఐకెఎస్ జెండాను వి కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కష్ణయ్య మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలోనూ బ్రిటిష్ వాళ్ళకి వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాలకు ఆల్ ఇండియా కిసాన్ సభ, రైతు సంఘం, రైతాంగ ఉద్యమం ప్రముఖ పాత్ర పోషించాయన్నారు. రైతాంగ ఉద్యమంలో వందలు వేల సంఖ్యలో తమ ప్రాణాలను దేశం కోసం పణంగా పెట్టారని అన్నారు. భారతదేశానికి 70 సంవత్సరాల అనంతరం అధికారంలోకి వచ్చిన మతోన్మాద బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు దాసోహం చేసే విధంగా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకే కుట్ర పన్నిందన్నారు. అందులో భాగంగానే రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి దేశవ్యాప్తంగా రైతులను ఇబ్బందులు పాలు చేసిందని ఆయన

వడ్డేశ్వరం కొరటాల, బాపనయ్య భవన్ వద్ద ఎఐకెఎస్ జండా ఆవిష్కరణ

దుయ్యబట్టారు. స్వాతంత్ర ఉద్యమాన్ని తలదన్నే రీతిలో ఏడాది పాటు జరిగిన రైతాంగ ఉద్యమం దేశ చరిత్రలోనే గుర్తుండి పోతుందని అన్నారు. ఇప్పటికీ రైతులు పండించిన ధాన్యాన్ని సగం మేరకు కూడా కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలలో భాగంగా భారత ఆహార సంస్థల ను (ఎఫ్ సి ఐ) నిర్వీర్యం చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వాన్ని దేననీ ఆయన అన్నారు. ఢిల్లీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతు సంఘంతో పాటు అనేక రైతు సంఘాలు నల్ల చట్టాలు రద్దు చేసేందుకు పోరాటం చేశాయని ఆయన అన్నారు. స్వాతంత్ర పోరాటంలో రైతాంగాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది ఏఐకేఎస్ అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై కేశవరావు అన్నారు. 1936లో ఏప్రిల్ 11వ తేదీన ఏర్పడిన ఆల్ ఇండియా కిసాన్ సభ జమీందారీ వ్యవస్థకు, నైజాం గిరి కి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిందని ఆయన అన్నారు. దున్నే వాడికి భూమి కావాలని పోరాటం చేసిన ఘనత ఏఐకేఎస్ కే చెల్లుతుందని అన్నారు. అంతేకాకుండా వ్యవ సాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. సూర్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి. వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయలపాటి శివ నాగరాణి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, రైతు సంఘం నాయకులు కాట్రగడ్డ శివన్నారాయణ, వీరస్వామి పాల్గొన్నారు.

ఉండవల్లిలో

ప్రజాశక్తి-తాడేపల్లి: రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం తాడేపల్లి పట్టణం, ఉండవల్లి, పెనుమాకల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన రైతు సంఘం పాదయాత్ర వల్లే ప్రభుత్వం నుంచి కొన్ని డిమాండ్లయినా సాధించుకోగలిగామని చెప్పారు. అదే స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని కోరారు. తాడేపల్లిలో జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, కొట్టె కరుణాకరరావు, వేముల దుర్గారావు, గాదె సుబ్బారెడ్డి, ఎస్.ముత్యాలరావు, డివి భాస్కరరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, గోపాల్రెడ్డి, టి.నాగేశ్వరరావు, ఎస్కె బాష తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడు: పాలపర్రుల ఎఐకెఎస్ జెండాను నాయకులు మద్దన వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు కె వెంకట శివరావు, డి రమేష్బాబు, కె ఎ హరిబాబు పాల్గొన్నారు.

పాలపర్రులో

మూడ్రోజులపాటు ప్రజాచైతన్య యాత్రలు

వివరాలు వెల్లడించిన సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నియోజకవర్గంలో ప్రజాచైతన్య యాత్రలు నిర్వహిస్తామని సిపిఎం, సిపిఐ నాయకులు ప్రకటించారు. ఈ మేరకు స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం విలేకర్లకు వివరాలను సిపిఐ ఏరియా కార్యదర్శి ఎన్.రామసుబ్బాయమ్మ, పట్టణ కార్యదర్శి పి.రామారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, నాయకులు ఎం.విల్సన్ వెల్లడించారు. నియోజకవర్గంలోని చిలకలూరిపేట పట్టణం, రూరల్ మండలం, నాదెండ్ల, యడ్లపాడు మండలాల్లో ఈ నెల 17, 18, 19 తేదీల్లో యాత్రలు ఉంటాయని, 17న అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించి యాత్రను ప్రారంభిస్తామని చెప్పారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నియంతత్వ పోకడలు పోతోందని, రాజ్యాంగాన్ని కాలరాస్తోందని, ప్రజల మధ్య మత ఉద్రిక్తతలను రెచ్చగొడుతోందని మండిపడ్డారు. మరోవైపు విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి దక్కాల్సిన నిధులు, ప్రాజెక్టులను విస్మరించిందని విమర్శించారు. ప్రజలపై పెట్రో, గ్యాస్ ధరలతోపాటు నిత్యావసర ధరల భారాన్ని మోపిందని చెప్పారు. ఈ అంశాలపై ప్రజల్ని చైతన్యం చేసేందుకు నిర్వహిస్తున్న యాత్రలను జయప్రదం చేయాలని కోరారు.

వాత్సల్య పథకానికి దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరూ లేకున్నా, లేదా వారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నా చదువుతున్న వారి పిల్లలకు వాత్సల్య పథకం ద్వారా ఆర్థిక సాయం అందుతుందని తహశీల్దార్ క్షమరాణి తెలిపారు. ఈ మేరకు తన కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ పథకానికి అర్హత సాధించిన వారికి నెలకు రూ.4 వేలు చొప్పున విద్యా, వైద్య అవసరాకు ఆర్థిక సాయం అందుంతుందని, దరఖాస్తులను ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లేదా సిడిపిఒ కార్యాలయంలో అందించాలని సూచించారు. దరఖస్తులు తమ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని చెప్పారు.

10వ వార్డులో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - నరసరావుపేట

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రకాష్ నగర్ 10వ వార్డులో మంగళవారం ప్రచారం చేపట్టగా పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్ మిట్టపల్లి రమేష్ పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను వివరించడంతోపాటు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ కౌన్సిలర్ ఎం.రమణారెడ్డి, నరసరావుపేట పట్టణ రేషన్ డీలర్స్ సంఘం అసోసియేషన్ అధ్యక్షులు ఎం.శేఖర్ పాల్గొన్నారు.

నీరివ్వకుంటే కంకి మొత్తం తాలవుతుంది

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు, నాయకులు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

సాగర్ కాల్వలకు సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి. బాలకృష్ణ కోరారు. ఈ మేరకు రైతులతో కలిసి తహశీల్దార్ భవానీశంకర్‌కు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ రబీ పంటగా రైతులు వరి సాగు చేశారని, కంకి పాలుపోసుకునే దశలో పైరు ఉండగా ఈ నెల 1 నుంచి కాల్వలకు నీటి సరఫరా నిలిపేశారని చెప్పారు. దీనివల్ల కంకులన్నీ తాలుగా మారే ప్రమాదం ఉందని, రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతోపాటు మొక్కజొన్నా సాగైందని, చివరి దశలో వేసిన పైరుకు ఇంకా రెండు తడుల నీరు అవసరమని చెప్పారు. ఈ పరిస్థితులన్నింటినీ గమనించి నీటిని విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు టి.అమరలింగేశ్వరరావు, కె.ప్రభాకర్‌రావు, జి.నరసింహారావు, టి.బ్రహ్మయ్య, టి.వెంకటేశ్వర్లు, సిహెచ్.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మరో 15 రోజులైనా సాగునీరివ్వాలి

ప్రజాశక్తి - మాచర్ల

వరి పంట చేతికొచ్చే దశలో సాగు నీటి సరఫరా నిలిపేయడం దారుణమని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మాచర్లకు మంగళవారం వచ్చిన ఆయన తొలుత జ్యోతిరావుఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ కుడికాల్వ ఆయకట్టు కింద రెండవ పంట వేసుకున్న రైతులు నీటి కోసం ఎదురు చూస్తున్నారని, అయితేవారికి కనీస సమాచారం లేకుండా నీరు నిలిపేశారని అన్నారు. నీటిని ఎప్పుడు విడుదల చేస్తారనే అంశంపైనా అధికారులు నోరు మెదపడం లేదని విమర్శించారు. నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని, 15 రోజులపాటు నీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆకాల వర్షాలు, చీడ పీడలతో కొన్నేళ్లుగా రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారని, పంటలు కళ్లముందే ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోదా? అని ప్రశ్నించారు.

మట్టి పరీక్షలపై వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి మురళి

ప్రజాశక్తి - నరసరావుపేట

మట్టి పరీక్షలపై జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులకు, రైతు భరోసా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకులకు స్థానిక రోటరీ క్లబ్‌లో మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి అధ్యక్షత వహించి పలు అంశాలపై క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కల్పించారు. పొలంలో మట్టి నమూనాల సేకరణ విధానము, చతుర్విభజన పద్ధతిలో మట్టి నమూనా తీసి సమాచార పత్రం జతచేసి ప్రయోగశాలకు పంపడం మొదలైన అంశాలను వివరించారు. భూసార పరీక్ష అవసరాన్ని చెప్పారు. డిఎఎటిటిసి డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ వివిధ నేల రకాలు, వాటి భౌతిక, రసాయనిక లక్షణాలను తెలిపారు. భూసార పరీక్షా కేంద్రంలో నిర్వహించే పరీక్షలు, అందుకు అనుగుణంగా ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. జిల్లా శిక్షణా అధికారి ఎం.శివకుమారి మాటాడాడుతూ పల్నాడు జిల్లాలోని నేల రకాలను, సమస్యాత్మక నేలల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా చెన్నకేశవుని రథోత్సవం

ప్రజాశక్తి - మాచర్ల

శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన రథోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. రథాన్ని రథం బజారు గుండా బురుజు సెంటర్‌కు తెచ్చి, తిరిగి ఆలయానికి చేర్చారు. వేడుకల్లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రథోత్సవం సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి మాచర్లకు రావడంతో ఆయనకు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. రథోత్సవానికి ముందే చెన్నకేశవస్వామి దేవాలయానికి వెళ్లిన బ్రహ్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి వెళ్లిపోయారు. ఉత్సవాల నేపథ్యంలో పట్టణం లోని పలు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రత్యేక కౌంటర్స్ ఏర్పాటు చేసి తాగునీరు, మజ్జిగ, పులిహోర, పెరుగన్నం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాయి. కొన్ని స్టాల్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. కూరగాయాల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏడాది కూడా మార్కెట్‌లో అన్నదానం చేశారు.

సమాధానం చెప్పలేకే అనర్హత వేటు : తులసిరెడ్డి



మాట్లాడుతున్న తులసిరెడ్డి

ప్రజాశక్తి - నరసరావుపేట

బిజెపి ప్రభుత్వ వైఫల్యాలు, మోడీ చదువు, అదానీ వ్యవహారాలపై పార్లమెంటులో రాహుల్‌గాంధీ ప్రశ్నించడాన్ని ఓర్చుకోలేని ప్రధాని మోడీ.. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయించారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.తులసిరెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా విస్తృత సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ అధ్యక్షత వహించగా తులసిరెడ్డి మాట్లాడుతూ వైఫల్యాలను ఒప్పుకోకుండా, ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం మోడీ ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమన్నారు. దీనిపై రాష్ట్రంలోని 3 ప్రధాన పార్టీలు నోరు మెదపక పోవడం ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమేనన్నారు. ఆ పార్టీల వల్ల రాష్ట్రానికి ఉపయోగం లేదని, వారిని రాష్ట్రం నుండి తరిమికొట్టాలని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. సమావేశంలో నాయకులు రాధాకృష్ణ, బాషా, సందీప్, ప్రసాద్, గోపి, నాగేంద్ర, అనిల్ పాల్గొన్నారు.

రేషన్ దుకాణంలో తనిఖీలు

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలతోని ఎండుగుంపాలెంలోని రేషన్ దుకాణంలో విజిలెన్స్ - ఎన్‌ఫోర్స్‌మెంట్, రెవెన్యూ అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. క్రాంతి మహిళా పొదుపు గ్రూపునకు చెందిన రేషన్ షాపులో 881 కిలోల బియ్యం అదనంగా ఉండడంతో నిర్వాహకురాలు డి.అనూషపై 6 (ఎ) కేసు నమోదు చేశారు. తనిఖీల్లో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మారెడ్డి, ఆర్ఐ రమీజా పాల్గొన్నారు.

దోపిడీ సాగదని ప్రతిపక్ష భయం : సిద్ధార్థరెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

గత ప్రభుత్వాల పాలనకు భిన్నంగా వైసిపి పాలన సాగుతోందని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. మాచర్ల లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒంగోలు జాతి ఎడ్ల పందేల్లో భాగంగా ఐదోరోజు పోటీలను సిద్ధార్థరెడ్డి ప్రారంభించిఇ మాట్లాడారు. అధికారాన్ని చేపట్టి ప్రజాధనాన్ని దోచుకోవాలని ప్రతిపక్షం అనుకుంటోందని, అందుకు భిన్నంగా జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం పేదలకు పంచుతున్నారని అన్నారు. ఇది చూసి ప్రతిపక్షాలకు భయం పట్టుకుందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించనున్నారని, ఆయనుకు అండగా యువత నిలవాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ సిఎంగా మళ్లీ కావాల్సిన అవసరం ఉందని చెప్పారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రఘురాంరెడ్డి, మాజీ చైర్మన్ టి.కిషోర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ డి.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లిలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. సిపిఎం పట్టణ నాయకులు సోలా ముత్యాలరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పూలే జీవితం నేటి యువతరానికి మార్గదర్శక మని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకర రావు, నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, కొట్టె కరుణాకరరావు, వేముల దుర్గారావు, ఎం.శ్రీనివాసరెడ్డి, డివి భాస్కరరెడ్డి, ఎస్కె బాషా, గోపాల్‌రెడ్డి, ఆర్.శ్రీనివాసరావు, టి.నాగేశ్వరరావు, సుందరయ్య సాంస్కృతిక సేవా సమితి కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి పాల్గొన్నారు. వైసిపి,టిడిపి కార్యాలయాల్లో వేర్వేరుగా పూలే జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. **ఫిరంగిపురం:** మండలం పొనుగుపాడులో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సభ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ వలి అధ్యక్షతన జరిగింది. పూలే చిత్ర పటానికి గ్రామ పంచాయతి సెక్రటరీ శౌరి కుమారు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుంటుపల్లి బాలకృష్ణ మాట్లాడుతూ 'దేశ మనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్త నాళాల వంటి వారు' అని ఎలిగెత్తిచాటిన ఆధునిక భారతదేశ మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు పూలే అని అన్నారు. పూలే బాటలో అందరూ నడవాలని కోరారు. నివాళులర్పించిన వారిలో సచివాలయ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రశేఖం, వీఆర్వో షేక్ అలీ, ఇంజ నీర్ నందిని, రైతు సంఘం నాయకులు జివిరావు, ఈ.హరి బాబు, వై.నాగేశ్వరరావు ఉన్నారు. **తెనాలి:**స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో పూలే జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. పూలే వంటి సామాజిక విప్లవ కారుల స్ఫూర్తితో టిడిపి ఆవిర్భవించిందని నాయ కులు అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తాడిబోయిన హరి ప్రసాద్, నియోజకవర్గ పార్టీ బి.సి.సెల్ అధ్యక్షుడు గిరి గణేష్,జిల్లా పార్టీ అధికార ప్రతినిధి జొన్నాదుల మహేష్ తదితరులు పాల్గొన్నారు. **మంగళగిరి:** వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలో పూలే జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, వైఎస్ఆర్సిపి నాయకులు మునగాల మల్లేశ్వరరావు, ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో కూడా పూలే జయంతి నిర్వహించి నివాళులర్పించారు.

కార్యక్రమంలో టిడిపి నాయకులు నందం అబద్దయ్య, జి.ధనుంజయరావు, కాండ్రు శ్రీనివాసరావు, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, గోశాల రాఘవ, భోగి వినోద్, వాకా మాధవరావు పాల్గొన్నారు. ఎపిఎస్పి కార్యా లయంలో కూడా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో ఎపిఎస్పి కమాండెంట్ సిహెచ్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు. **పెదనందిపాడు:** స్థానిక పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో పూలే చిత్రపటానికి పూల మాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశానికి గ్రంథాలయ నిర్వాహకురాలు పి.సుభాషిని అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్టియు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహన్‌రావు పాల్గొన్నారు. **పొన్నూరు రూరల్:** స్థానిక వైసిపి, టిడిపి కార్యాలయాల్లో పూలే జయంతి కార్యక్రమాలు జరిగాయి. పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాసంగం డెయిరి చైర్మన్, సీనియర్ నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. **ఎఎన్‌యు:** ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని మహాత్మ జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. వర్శిటీలోని పూలే అధ్యయన కేంద్రం, పూలే కాంస్య విగ్రహాల వద్ద విశ్వవిద్యాలయ అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళులర్పించారు. అనంతరం డైక్‌మెన్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి అధ్యయన కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తిరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ స్త్రీ అభ్యున్నతికి,మహిళా విద్య,కుల వివక్షకు వ్యతి రేకంగా పోరాటం చేసిన సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు.

తాడేపల్లిలో నివాళులర్పిస్తున్న సిపిఎం పట్టణ నాయకులు సోలా ముత్యా లరావు తదితరులు

పొనుగుపాడులో

తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో అద్దంకి కళాకారులు

అమరావతి ఉద్యమానికి అద్దంకి కళాకారుల సంఘీభావం

ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి ఉద్యమానికి ప్రకాశం జిల్లా అద్దంకి కళాకారులు సంఘీభావం తెలిపారు. అద్దంకికి చెందిన నందమూరి కళా పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో కళాకారులు అమరావతి ఉద్యమం,రైతుల వెతలు గురించి పాటలను ఆలపించారు.రైతులు, మహిళలు, వ్యవసాయ కూలీలు రోడ్డున పడి ఉద్యమిస్తుంటే ప్రభుత్వం మిన్నకుండి పోవడం సిగ్గు చేటని నందమూరి కళా పరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు విమర్శించారు. రైతులతో ఇప్పటి వరకు ప్రభుత్వం చర్చించకుండా నియంతృత్వ పోకడలతో వ్యవ హరించడం దారుణమన్నారు. దీక్షా శిబిరం సమన్వయ కమిటీ సభ్యులు కాటా అప్పారావు మాట్లాడుతూ, రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. అద్దంకి నియోజకవర్గం నుంచి వచ్చి అమరావతి ఉద్యమానికి మద్దతు తెలిపిన కళాకారులు గోవాడ శ్రీకాంత్, చేబ్రోలు వెంకట సుబ్బయ్యను రైతులు,మహిళలు అభినందించారు. కాగా, అమరావతిని రాష్ట్ర ఏకైక రాజధానిగా కొన సాగించాలని డిమాండ్ చేస్తూ రైతులు, మహిళలు చేస్తున్న దీక్షలు మంగళవారంతో 1211 వ రోజుకు చేరాయి.వెంకటపాలెం, మందడం, వెలగపూడి,నె క్కల్లు,అనంతవరం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించారు.

దుగ్గిరాల యార్డులో కొత్త పంట విక్రయాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో పసుపు క్రయ విక్రయాలు ఊపందుకున్నాయి. సోమవారం 1054 క్వింటాళ్లు, మంగళవారం 536 క్విం టాళ్ల పసుపు అమ్మకాలు జరిగాయి. ఇటీవల కాలంలో ఇంత పెద్ద మొత్తంలో అమ్మకాలు జరగడం ఇదే తొలి సారి. కొత్త పంట మార్కెట్‌కు రావడంతో అమ్మకాలు పెరిగాయి. ప్రస్తుతం ధరలు ఆశాజనకంగా లేనప్పటికీ రైతులు పండించిన పంట అమ్మేస్తున్నారు. వ్యాపా రస్తులు ధరలు పెరుగుతాయేమోనని కొనుగోలు చేస్తు న్నారు. డెల్టా ప్రాంతంలో కౌలు రైతులు తీసుకొచ్చిన అసలుపై వడ్డీ పెరిగిపోతుందేమోనని అమ్మకాలు చేస్తున్నారు. మంగళవారం ధరలు క్వింటా ఒకటికి కనిష్ట ధర రూ.4, 300, గరిష్ట ధర రూ.5,150, సగ టు రూ.4,900 పలికాయి. ఇది రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కావు. ఎనిమిది వేల రూపాయలకు పైబడి ఉంటేనే రైతులు గట్టెక్కుతారు.కౌలు రైతులైతే రూ.10, 000 ఉంటే గాని గట్టెక్కే పరిస్థితి లేదు.గత ఏడాదిలో యార్డులో క్రయ విక్రయాలు తగ్గినప్పటికీ, ధరలు ఆశా జనకంగా లేనప్పటికీ సంవత్సరానికి స్థానిక వ్యవ సాయ మార్కెటింగ్ యార్డు తమ లాభా లను పెంచు కోగలిగింది.

చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా

ఎన్.శ్రీనివాసరావు

2021-22 లో రెండు కోట్ల 18 లక్షలు నికర లాభాలు రాగా, 2022-23 సంవత్సరంలో రెండు కోట్ల 90 లక్షల రూపాయలు వచ్చాయి. గత సంవత్సరం కన్నా దాదాపు రూ.72 లక్షలు అధికం. దీనిలో దాదాపు కోటి రూపాయలు ధాన్యంపై చెక్‌పోస్టుల ద్వారా వసూలు చేయగా, మిగిలిన మొత్తం యార్డులో వ్యాపారం ద్వారా వచ్చింది. చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేసి గతంలో ఎన్నడూ లేనివిధంగా అధిక మొత్తాన్ని వసూలు చేయగలిగామని యాడ్ సెలెక్షన్ గ్రేట్ సెక్రటరీ ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. వ్యాపా రస్తుల బకాయిలు కూడా వసూ లు చేస్తా మన్నారు ఆదాయ మార్గాలు పెంచుకోవ డానికి అన్ని విధాల కృషి చేస్తున్నామన్నారు. 8000 మెట్రిక్ టన్నుల కెపాసిటి కలిగిన గోడౌన్‌లు ఖాళీగా ఉన్నాయి, వ్యాపా రస్తులకు, రైతులకు పంటలు నిల్వ చేసుకోవడానికి అద్దెకు ఇస్తామన్నారు. ప్రస్తుతం మొక్కజొన్న, జొన్న, మినుము, పెసలు పంటలు రైతు చేతికి అందు తున్నాయని, చెక్‌పోస్టులు పటిష్టం చేశా మన్నారు దీంతో వ్యాపారస్తులు నుండి ఫీజు రూపంలో ఆదాయం పెరుగుతుందని, యార్డులో నిరంతరం క్రయ విక్రయాలు జరిగేలా చర్యలు చేపడతామన్నారు.

హమాలీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

షేక్ బాజీ

యార్డు లాభాలు పెరగడంతో హమాలీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సాగిస్తున్నామని యార్డు చైర్మన్ షేక్ బాజీ తెలిపారు. 115 మంది హమాలీలకు యూని ఫాంలో ఉచితంగా పంపిణీ చేశామన్నారు. హమాలీల లైసెన్సులు కూడా రెన్యువల్ చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధికి పాలకమండలితో కలిసి కృషి చేస్తామన్నారు.

కౌలు రైతులకు రుణ సదుపాయం కల్పించండి

ప్రజాశక్తి - తాడికొండ

కౌలు రైతులకు రుణ సదుపాయం కల్పించాలని మండల రైతు సంఘం కార్యదర్శి కనగాల పూర్ణచంద్రరావు అన్నారు, రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తాడికొండలో రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాలు తీసుకొని భూస్వాములు రాయితులు అనుభవిస్తుంటే, కౌలు రైతులు రుణాలు తీసుకొని అవి కట్టలేక ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. నల్ల చట్టాలను దొడ్డిదారిలో అమలు చేయాలని చూస్తున్నారని, మోటార్లకు మీటర్లు బిగింపు తగదని అన్నారు. రైతులను మోసం చేసిన జగన్ తెరమరుగైయ్యే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు రైతు పంట పండించకపోతే దేశంలో ఆహార కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు చింతల భాస్కరరావు, మాదల చెంచయ్య, సుభాని,తాయి శ్రీహరి, కృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయంలో పెండింగ్‌లో ఉన్న 15 మంది లబ్ధిదారులకు మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, కార్పొరేషన్ కమిషనర్ యు.శారదాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని అవర్‌ప్లేస్ రోడ్ లో ఉదయం 09:00 గంటల నుండి 12:00 గంటల వరకు బుధవారం విద్యుత్ సంఫరాలో అంతరాయం కలగనుంది. ఈ మేరకు మంగళగిరి విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ, ఎఇ కె.నాగమల్లేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసర విద్యుత్ లైన్‌ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని తెలిపారు. పట్టణ ప్రాంత ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాల్సిందిగా కోరారు.

ఆటిజంపై కెఎల్‌యులో ఒక్కరోజు వర్క్‌షాప్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయంలో బుధవారం ఆటిజంపై ఒక రోజు వర్క్ షాపును నిర్వహిస్తున్నట్లు కెఎల్ యు చైర్మన్, ఛాన్సలర్ కోనేరు సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జి 20 దేశాల సదస్సు నిర్వహణ కమిటీ సభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జి20 సదస్సు కమిటి, ఇంటర్నేషనల్ బ్రెయిన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్‌తో పాటు, మంగళగిరి బ్రాంచి ఎస్.బి.ఐ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరపున అప్ కాస్ట్, అమత విశ్వ విద్యాపీఠం తదితర సంస్థలు తమకు సహకార మందిస్తున్నట్లు తెలిపారు.ఈ వర్క్‌షాపులో పలువురు ప్రముఖుల ప్రసంగాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

ఐదు శాతం పన్ను రాయితీని వినియోగించుకోండి

ప్రజాశక్తి-గుంటూరు : డిమాండ్ నోటీసు కోసం వేచి చూడకుండా ఈనెల 30వ తేదీలోపు ముందస్తు పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను ఏక మొత్తంగా ఏప్రిల్ నెలాఖరులోపు చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5శాతం రాయితీ లభిస్తుందని, డిమాండ్ నోటీసులు కోసం వేచి చూడకుండా కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లను సంప్రదించి పన్ను చెల్లించి రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంగవారం నాటికి ఐదుశాతం రాయితీని నగరంలో 10841 మంది వినియోగించుకున్నారని వెల్లడించారు. పన్ను చెల్లింపు సమాచారం కోసం ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు పని చేసేలా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశామన్నారు. పన్ను చెల్లింపునకు జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంతోపాటు, భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్ లోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్డులోని 148వ వార్డు సచివాలయాల్లో కూడా క్యాష్ కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

జిజిహెచ్‌లో కరోనా మాక్ డ్రిల్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కరోనా రోగులకు అత్యవసర చికిత్సలు అందించేందుకు సంబంధించి గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి లో మంగళవారం సాయంత్రం మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. మాక్ డ్రిల్ లో భాగంగా మొదట రోగికి లక్షణాలను బట్టి ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహించడం, రిపోర్ట్ మేరకు వారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వార్డులలో చేర్చి చికిత్స అందించడం, అవసరమైన పక్షంలో రోగికి ఆక్సిజన్ పైపు లైను ద్వారా ప్రాణ వాయువు అందించడం వంటి వాటిపై మాక్ డ్రిల్‌ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జీజీహెచ్ లోని ఆక్సిజన్ ప్లాంట్లు మరియు జగనన్న ప్రాణవాయువు పథకం క్రింద పీఎస్ఏ ప్లాంట్‌ను తనిఖీ చేయడం జరిగింది. అందుబాటులో ఉన్న మందులు, పరీక్షల నిర్వహణ చేపట్టడం వంటి వాటిపై మాక్ డ్రిల్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రావణ్ బాబు, జీజీహెచ్ పర్యవేక్షలు డాక్టర్ ప్రభావతి మీడియాతో మాట్లాడుతూ కరోనా రోగులకు చికిత్సలు అందించేందుకు చేపట్టిన చికిత్స విధానాలను వివరించారు. గర్భిణీలకు చికిత్స అందించేందుకు వారికి ప్రత్యేకంగా వార్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోగులకు అవసరమున్న బెడ్లు, వారికి వైద్య చికిత్సలు అందించేందుకు డాక్టర్లు, మెడికల్ సిబ్బందిని సిద్ధపరచుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొన్న అనుభవంతో కోవిడ్ కేసులు పెరిగినప్పటికీ వాటిని సమర్ధవంతంగా ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు. నోడల్ అధికారి డాక్టర్ ఫాతిమా బేగం, డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ, డాక్టర్ చంద్ర రాధిక రాణి, డాక్టర్ ఇజ్రాయేల్ పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే వరికపూడిసెల

హామీలిస్తున్నా.. విస్మరిస్తున్న పాలకపార్టీలు

ప్రాజెక్టు సాధన రౌండ్ టేబుల్ సమావేశంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఇతర నాయకులు

ప్రజాశక్తి - వినుకొండ

వెనకబడిన పల్నాడు ప్రాంతంలో వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణం ఎంతో అవసరమని, దీన్ని ఐక్య ఉద్యమాల ద్వారానే సాధిస్తామని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం నాలుగు దశాబ్దాలుగా పోరాడుతున్నా పాలక పార్టీలు మాత్రం విస్మరిస్తూనే ఉన్నాయని మండిపడ్డారు. ప్రాజెక్టు సాధన కోసం పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని కారంపూడి రోడ్డులోని కళ్యాణ మండపంలో మంగళవారం అఖిలపక్ష రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు టి.ఆంజనేయులు అధ్యక్షత వహించారు. వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ బొల్లాపల్లి, వెల్దుర్తి, దుర్గి మండలాలు బాగా వెనకబడ్డాయని, తాగునీరు, సాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వరికపూడిసెల నిర్మాణం పూర్తయితే తాగునీటి సమస్య శాశ్వతంగా తీరడంతోపాటు అనేక భూములు సాగులోకి వస్తాయని చెప్పారు. ఇంత కీలకమైన ప్రాజెక్టును ఈ నాలుగేళ్లలో స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోపోవడం బాధాకరమన్నారు. ఈ ప్రాజెక్టు సాధన కోసం సాగే ఉద్యమాలకు తాను సహకరిస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రాజెక్టులన్నీ కుంటుపడ్డాయని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో నీటి సమస్య తీవ్రం కానుందని అన్నారు. ఇప్పటికైనా ప్రజాభిప్రాయాన్ని గౌరవించి వరికపూడిసెలకు

ఐక్యత అభివాదం చేస్తున్న వివిధ సంఘాలు, పార్టీల నాయకులు

అనుమతులతోపాటు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే తన మొదటి ప్రాధాన్యం వరికపూడిసెల ప్రాజెక్టేనని అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు నిర్మాణమైనా ప్రజా పోరాటాల వల్లే జరిగిందని, ఇప్పుడు కూడా అదేమార్గమని, ప్రజా సంఘాలు, పార్టీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు రాకుంటే చొక్కా పట్టుకుని నిలదీయండి అంటూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నాలుగేళ్ల కిందట అన్నారని, ప్రాజెక్టును నిర్మించకుంటే ఊర్లకు రానివ్వొద్దు.. ఓట్లు అడగను.. అని అన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు సాధన కోసం కార్యాచరణను తోట ఆంజనేయులు ప్రకటించారు ఈ నెలలో ప్రభుత్వ అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడం, ఎంపీలు, ఎమ్మెల్యేలను కలిసి రాయబారాలు నడపడం, ప్రాజెక్టు ప్రాధాన్యంపై ఈ నెలాఖరులో ప్రచారం, వచ్చే నెలలో నిరాహార దీక్షలు, ఆందోళన చేపట్టడం, నూతన కమిటీని ఎన్నుకోవడం అని వివరించారు. సమావేశంలో వివిధ సంఘాలు, పార్టీల నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్, ఏపూరి గోపాలరావు, మారుతి వరప్రసాద్, రాంబాబు, రామాంజనేయ నాయక్, కోట నాయక్, గోవింద నాయక్, ఎస్కె ఫిరోజ్, దుర్గాప్రసాద్, భాస్కర్, ఎం.సీతయ్య, వెంకటేశ్వర్లు, బి.కోటేశ్వరరావు, ఎన్.శ్రీనివాసరావు, నాగశీను, యు.రాము, శ్రీనివాసరావు, వందనం పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు

కల్లూరి శ్రీనివాసరావుకు నియామక పత్రం అందజేస్తున్న రాజేంద్రప్రసాద్ తదితరులు

సర్పంచ్‌ల సంఘం ఉమ్మడి జిల్లా నూతన అధ్యక్షులుగా తిమ్మాపురం సర్పంచ్ కల్లూరి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. మంగళవారం సంఘం జిల్లా విస్తృత సమావేశం స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అనంతవరప్పాడు సర్పంచ్ దారా వెంకటరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా గుండాలపాడు సర్పంచ్ పెదబాబు, కార్యదర్శిగా ఉప్పలపాడు సర్పంచ్ కర్నాటి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.ప్రతాప్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.లక్ష్మీముత్యాలరావు, కె.రమేష్ నూతన అధ్యక్షునికి, ఇతర కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందచేశారు.

సర్వమత సమానత్వానికి ప్రతీక ఇఫ్తార్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రార్థనలు నిర్వహిస్తున్న భాష్యం రామకృష్ణ, మతపెద్దలు

రంజాన్ మాసంలో ఇఫ్తార్ సర్వమత సమానత్వానికి ప్రతీక అని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక గోరంట్లలోని భాష్యం టెన్త్ క్యాంపస్‌లో ఛైర్మన్ రామకృష్ణ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులు ఆయురారోగ్యాలతో, సంపదలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ముస్లిం మత పెద్ద అహ్మద్ అబీద్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఆయన చేతులమీదుగా ఇఫ్తార్ విందు ప్రారంభించారు. కార్యక్రమంలో భాష్యం డైరెక్టర్ భాష్యం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

దాసరిపాలెంలో కళ్లం విద్యార్థుల సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రూరల్ మండలం, దాసరిపాలెంలో కళ్లం ఇంజినీరింగ్ కాలేజి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దత్తత తీసుకొని గ్రామంలో వారంరోజులపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రత్యేక శిబిరంలో భాగంగా గ్రామస్తులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు, ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రత, రేషన్, వ్యాక్సినేషన్, టాయిలెట్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ క్యాంపులో 75 మంది వాలంటీర్లు పాల్గొన్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఉమాశంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ అడ్మిన్‌లు యుగందర్, తులసీరామ్, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్, అసోసియేట్ ప్రొఫెసర్ దోరశిల శ్రీనివాసులు, భరత్ పాల్గొన్నారు.

అవగాహన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు